
# ఎర్రగీతలు



ప్రఖ్యాత రచయిత సాంబయ్యగారి మరణ వార్త పేపర్లో చదువుతూనే, ఆవార్త ప్రచురించిన 'కాలం' పొడుగునా ఎర్ర సిరాతో అండర్‌లైన్ చేసినట్టు అనిపించింది నాకు. (ఈ గీతల సంగతి తరువాత చెప్తాను.)

సాంబయ్యగారిది హఠాన్మరణమే.

డెబ్బై దాటిన వయసే అయినా ఎప్పుడూ ఆరోగ్యంగ ఉల్లాసంగా కనిపించే వారు. ఆయన వచన రచనా శైలిలో కనిపించే లాలిత్యమే ఆయన పెదవుల మీద కూడా సదా తళుక్కున మెరుస్తూ కనిపించేది.

సాంబయ్యగారి మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తపరుస్తూ దేశం నలుమూలల నుంచీ ప్రముఖులూ, సాహిత్య వేత్తలూ, రచయితలూ పంపిన సందేశాలు మరుసటి రోజు నుంచీ పత్రికలలో ప్రముఖంగా ప్రచురింప బడ్డాయి. ఆకాశవాణి ఈ వార్తను విషాద స్వరంతో ప్రసారితం చేసింది.

సాంబయ్యగారితో వ్యక్తిగత పరిచయమూ ఆత్మీయతా ఉన్న ప్రముఖులూ, అభిమానులూ, రచయితలూ కొందరు కలిసి 'సాంబయ్య స్మారకనిధి'ని ఏర్పాటు చెయ్యటానికి ఒక సంఘంగా ఏర్పడ్డారట.

సాంబయ్యగారు పరమపదించిన మూడు నెలలకి కాబోలు, సదరు సంఘం నుంచి నాకో లేఖ వచ్చింది. స్మారక నిధిని ఏర్పాటు చేసి సాంబయ్యగారి కుటుంబానికి ఎంతో కొంత చేయూత నివ్వటంతో బాటు, ఆయన సాహిత్య సేవను సమగ్రంగా చర్చించటానికీ ఆయన జీవిత విశేషాలను జనానికి అందించటానికి 'సాంబయ్య స్మారక సంచిక' ప్రచురించాలని సంకల్పించారట. సాంబయ్య గురించి నన్నొక వ్యాసం పంపవలసినదిగా వారి అభ్యర్థన!

వార్తని కలవరపడటం వేరూ, మనసు సానుభూతితో స్పందించటం వేరూ! స్మారక సంచికకు రచన చెయ్యటం నేరగాను.

సాంబయ్యగారి గురించి నేనేదైనా రాయవలసి ఉందనేసరికి– నా అంతరంగం పరిపరి విధాలుగా ఆయనకూ నాకూ ఆత్మీయత పెనవేసుకున్న రోజులవైపు పరుగుతీసింది.

ప్రఖ్యాత రచయిత సాంబయ్యగారికీ నాకూ–చాలా దగ్గరి సాన్నిహిత్యం ఉండిన మాట నిజం. కాని, అది సుమారు తొమ్మిది సంవత్సరాల క్రితం మాట!

లోకానికి చాలావరకూ తెలియకపోవచ్చు, తెలియగలిగినా లోకం ఎప్పుడూ పట్టించుకుని ఉండి ఉండక పోవచ్చుగాని – ఇటీవలి కాలంలో సాంబయ్యగారికీ నాకూ సయోధ్య లేదు!

ఆ–ఈ– కారణాల వల్ల ... సాంబయ్య గారి గురించి వ్యక్తిగతంగా గాని, ఆయన సాహిత్య కృషి గురించి గాని నేను రాయగలగటం చాలా కష్టం.

కారణాలూ వగైరా ఏకరువు పెట్టకుండా, సాంబయ్య స్మారక సంచికకు రచన చెయ్యటానికి ప్రస్తుతం నాకు తీరిక లేదనీ, పనుల ఒత్తిడి అధికంగా ఉందని – ఏవో సాకులు చెబుతూ సాంబయ్య స్మారక సంఘం వారికి క్షమాపణలతో ఉత్తరమొకటి రాసి, తప్పించుకో జూశాను

నా సాకులూ పనిచెయ్యలేదు, సంఘం వారు నన్ను వదిలిపెట్టనూ దలచలేదు. పనిగట్టుకుని ఒక కార్యకర్త నా దగ్గరికి రానేవచ్చా – "లేట్టైనా ఫరవాలేదు... మీ రచన లేకుంటే స్మారక సంచికకు నిండుదనం ఉండదు ... సాంబయ్యగారికి చాలా దగ్గరగా చనువుగా చాలాకాలం ఉన్నవారిలో మీరు ముఖ్యులు ... ఆ సినిమాలూ అవీ ఆయనను మరి బిజీగా చేసేసి చివరిదినాల్లో మీరు మునుపటిలా కలుసుకోవటం పడలేదను కోండి.. అయినా ఆ ఆత్మీయత లెక్కాడికి పోతాయి? దయచేసి మీరు తప్పకరాయాలి. మీ కోసం నాలుగు ఫుల్ పేజీలు ఖాళీగా ఉంచుతాం."

అసంకల్పితంగానే అయినా అంత మొగమాట పెట్టించుకున్నాక, ఇక స్మారక సంచికకు రచన చెయ్యటం తప్పని సరయింది

తీరా ఎన్నుకున్నాక, అన్నీ సమస్యలే ఎదురైనాయి. నా లైబ్రరీ అంతా గాలించినా సాంబయ్యగారి పుస్తకాలు రెండుకి మించి దొరకలేదు. పత్రికలూ గట్రా సొగత చేసే అలవాటు నాకు బొత్తిగా లేకపోయె!

వ్యక్తిగతంగా సాంబయ్యగారి గురించి నేను రాయటం కుదరదని ముందే తీర్మానించుకున్నాను. ఆయన రాతలా, వెంటనే చాలినన్ని దొరికేలా లేవు. విన్నో చదివి ఉన్నాను గాని, ప్రముఖంగా పేర్కొన దగిన వంటూ గుర్తు రాలేదు. ఉద్యోగ విధులు నిర్వర్తించటంలో–కొన్నిరోజులు సాంబయ్య


## అప్పు లభించును

రు. 20,000 లు అంతకు మించి, సరళమైన వడ్డీ మరియు సులభ వాయిదాలపై భవనములు, భూములు, షాపులు, పారిశ్రామిక యూనిట్లు, మిల్లులు, థియేటర్లు, ప్రయివేటు లిమిటెడ్, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు, ఓనర్‌షిప్ బ్యాంకుల హామీలపై లభించును వ్రాయండి లేక నేరుగా సంప్రదించండి

**SUPREME CORPORATION (Bankers)**
**F. 15, 'EVEREST' 7th Floor, Near Famous Cine Laboratory,**
**Tardeo Road, BOMBAY 400034, Phone 385126**

**దంత వైద్యులు చెబుతున్నారు:**
**చిగుళ్ల బాధలు, దంతక్షయం అరికట్టడానికి, నియమానుసారంగా పళ్లను బ్రష్ చేసుకొని, చిగుళ్లను మాలిష్ చేసుకోవాలి.**

**ఫోర్‌హాన్స్ టూత్ బ్రష్ వాడండి. ప్రత్యేకంగా రూపొందించబడిన ఫోర్‌హాన్స్ డబుల్-యాక్షన్ టూత్ బ్రష్ మీ పళ్లను శుభ్రపరచడంతోపాటు చిగుళ్లను మాలిష్ కూడా చేస్తుంది.**



పళ్లను బ్రష్ చేసుకోవడానికి, చిగుళ్లను మాలిష్ చేసుకోవడానికి ఫోర్‌హాన్స్ పద్ధతి నేర్చుకోండి "పళ్లు, చిగుళ్లను గురించి తీసుకోవలసిన శ్రద్ధ" అనే రంగుల పుస్తకం **ఉచితంగా** కావాలంటే ఈ చిరునామాకు వ్రాయండి ఫోర్‌హాన్స్ డెంటల్ అడ్వయిజరీ బ్యూరో, డిపార్ట్‌మెంట్ నెం B42-185 పోస్టు బేగ్ 11463, బొంబాయి 400 020 ఏ భాషలో కావాలో వ్రాయండి!

**ఫోర్‌హాన్స్**

**డబుల్-యాక్షన్ టూత్ బ్రష్ — దంతవైద్యునిచే సృష్టింపబడిన ఫోర్‌హాన్స్ టూత్ పేస్టుకు సరియైన జోడీ.**

195F-152 TEL


## ఎర్రగీతలు

గారి గురించి ఆలోచించే తీరికలేకపోయింది.

ఈలోగా స్మారకసంపుటం వారినుండి అప్పుడప్పుడూ గమనికలు అందుతూనే ఉన్నాయి.

ఏమైనా కానిమ్మనుకుని ఒక రాత్రంత నిద్రమేలకుని ప్రయత్నించి సాంబయ్యగారి గురించి రాత మొదలెట్టి పేజీ తిరక్కుండానే రాసింది చించేశాను నా గిలుకు నాకే కృతకంగా అనిపించింది!

కీ॥ శే॥ సాంబయ్యగారికీ నాకూ ఒకానొకప్పుడు ఉండిన ఆత్మీయ పరిచయాన్ని [illegible] పూర్తిగా ఒకసారి సింహావలోకనం చేసుకోవాలని వచ్చింది నాకు!

అప్పుడు నేను చిన్నవాణ్ణి నిజానికి— కుర్రవాణ్ణి. పత్రికలూ పుస్తకాలూ అందినవి అందినట్టు చదివి పడేస్తూ, తెల్లకాగితాలు చూసి ఆవేశపడిపోయి చేతికొచ్చింది గిలికి పడేస్తూ, వాటిని సాపు చేసి ప్రతి పత్రికకూ పంపిస్తూ, అవి అచ్చు పడితే ఆనందిస్తూనూ తిరిగొస్తే గొప్ప విషాదాన్ని అనుభవిస్తూనూ ఉండే రోజులవి.

ఆ రోజుల్లోనే సాంబయ్యగారితో నాకు పరిచయం కలిగింది ఎక్కడో ఏమిటో గుర్తు లేదు గాని, ఏదో కవిసమ్మేళనం సందర్భంలో కాబోలు— ఎవరోనన్ను ఆయనకి పరిచయం చేశారు "నమస్కారమండీ" అని నేనంటే .. "నమస్కారం బాబూ!" అని ఆయన తళుక్కుమనే ఆ మధుర హాసంతో నావేపు చూడటం మాత్రం- ఆ తరువాత చాలారోజులు పదేపదే గుర్తొస్తూ ఉండేది

మనిషికీ మనిషికీ మధ్య స్నేహం ఎప్పుడైనా ఎలా అయినా కలిగి పెరిగి ఆత్మీయంగా పెనవేసుకోవచ్చు సాంబయ్య గారు నాపట్ల ఆనాడు చూపిన వాత్సల్యం నన్ను ఆయన స్నేహబంధంలోకి వశపరచుకోవటం అతి సులువుగా జరిగిపోయింది.

చిత్రమేమిటంటే- ప్రథమ పరిచయం దాకా సాంబయ్యగారి రచనల పట్ల నాకో ప్రత్యేకమైన అభిమానం ఏమీలేదు తరవాత ఆయన రచనలు చదివిన గుర్తేగాని, అవి నన్ను మరీ బలవత్తరంగా ప్రభావితం చెయ్యటం జరగలేదు. అయితే — పరిచయమయ్యాక మాత్రం సాంబయ్యగారి ప్రతి

రచనూ ప్రత్యేక శ్రద్ధతో చదువుతూ ఉండేవాణ్ని, చదివి, ఆయనతో ఎప్పటి కప్పుడు ఆసక్తిగా చర్చిస్తూ ఉండేవాణ్ని కూడా.

సాంబయ్యగారికి అభిమానులకు కొదువ లేదు వయసునా గౌరవంలోనూ పలుకుబడిలోనూ నన్ను మించిన వారెందరితోనో ఆయనకు పరిచయాలూ స్నేహాలూ ఉండేవి. అయినా, ఆ అందరిలోనూ ప్రత్యేకించి నా పట్ల ఆయన చూపే శ్రద్ధా వాత్సల్యమూ నన్ను ముగ్ధుణ్ణి చేస్తూ ఉండేవి.

ఆ రోజుల్లో నేను వయసుకి మించిన ఆలోచనలతోనూ రచనోత్సేకంతోనూ సతమతమౌతూ ఉండేవాణ్ణనే చెప్పుకోవాలి. (కొంతవరకు అసందర్భమే అయినా!)

సాంఘిక దురన్యాయాలు, పెచ్చు పెరిగే అవినీతి, నిరుద్యోగమూ వగైరా — నా మనసును విపరీతంగా కలచి వేస్తూ ఉండేవి.

రచనా, సాంఘిక ప్రయోజనమూ మొదలైన భావాలను అప్పుడప్పుడే ఒంట పట్టించుకునే దశవాది.

సాంబయ్యగారితో సాహిత్య విషయాలు చర్చిస్తూ ఉండటం నాకో చక్కటి అనుభూతిగా ఉండేది. సాహిత్య జీవితం ఏ కారణం చేతనైనా, ఒక ఎడారిలా అనిపిస్తే ఆ క్షణాల్లో సాంబయ్యగారి సాన్నిహిత్యం ఒక ఒయాసిస్‌లా ఊరట కలిగిస్తూ ఉండేది.

సాంబయ్యగారు తరతమ భేదాలున్న మనిషిలా కనిపించేవారు కారు ఆయనింటికి నేనెంత తరచుగా వెళ్ళేవాణ్నో, మా ఇంటికి ఆయనా అంత తరచుగానూ వచ్చేవారు. పుస్తకాలూ, సాహిత్య విశేషాలూ, దేశపరిస్థితులూ, సినిమాలూ ..... వగైరా అనేక విషయాలు చర్చనీయాంశాలుగా ఉండేవి.

ఎంతైనా రచయితలు కొంచెం ప్రత్యేక వ్యక్తులు గదా! రచయితల కొన్ని అలవాట్లూ, మాటల ధోరణీ — ఆసక్తికరంగా ఉంటాయి. సన్నగా పొడువుగా రివటలా ఉండే సాంబయ్యగారికి పొడుం పీల్చే అలవాటుండేది. మధ్య మధ్యన గోల్డ్‌ఫ్రేం కళ్ళద్దాలు చప్పున తీసి జుబ్బా అంచుతో శుభ్రంచేసి మళ్ళీ పెట్టేసుకోవటం ఆయన అలవాటు. నవ్వటం ఎంత సహజమో ఆయన నవ్వుకోవటమూ అంతే సహజం. కొత్త పుస్తకాలు సేకరించి చదవటంలో చాలా ఉత్సాహం ఉండేది ఆయనకి. నా దగ్గరుండే పుస్తకాలు అప్పుడప్పుడూ పట్టుకెళ్తూ ఉండేవారు.

'పుస్తకం వనితా విత్తం' అనే హెచ్చరికను చాలావరకు పాటించే వాడినే అయినా, సాంబయ్యగారి విషయంలో అలా ప్రవర్తించే వాణ్ని కాను. ఎంతటి 'పద్ధతి మనుషు'లైనా పుస్తకాల విషయంలో మాత్రం కొన్ని చిన్న బలహీనతలకు లొంగిపోక తప్పదేమో!

నా దగ్గర్నుంచి పట్టుకెళ్ళే పుస్తకాలు చాలామటుకు చదివిన వెంటనే సాంబయ్యగారు తిరిగిచ్చేసే వారేగాని, కొన్ని మాత్రం చాలా రోజులు అట్టే పెట్టేసుకునేవారు. నేనా — పుస్తక రాక్షసుణ్ణి! రావలసిన పుస్తకాల గురించి నిర్మొగమాటంగా అడిగే వాణ్ణి. "అదా... ఆ పుస్తకమా... యిస్తాను ...చదివేశాను...ఎక్కడ పెట్టేశానో గుర్తు




SARASWATA NIKETANAM NO VETAPALEM

రావటంలేదు. చెరిపేస్తాను..." అనేవారు. అలా రెండు మూడుసార్లు అడిగించుకున్నాక ఆ పుస్తకాన్ని తిరిగిచ్చేవారు.

మొదట మొదట్లో పుస్తకాలవిషయంలో సాంబయ్యగారికీ నాకూ పెద్ద రగడ జరగాల్సింది, ఆగిపోయింది. నాకు పుస్తకాలెప్పుడూ కొన్నవి కొన్నట్టు — ఎప్పుడూ కొత్తవిగా ఉంచటం అలవాటు. అట్టలు వెయ్యటం దగ్గరా అజాగ్రత్త చేసే వాణ్ణి కాను. పెన్సిలు, పెన్ను వగైరా — అమ్మ పుస్తకంలో వాడటానికి వీలులేదు. అండర్‌లైన్ చెయ్యటం, మార్జిన్‌లో గుర్తులు పెట్టటం, కామెంట్లు రాయటం వంటి పనుల పట్ల నాకో ప్రత్యేకమైన నిరసన ఉండేది.

సాంబయ్యగారు నాకు తిరిగిచ్చిన ఒకానొక ఆంగ్లగ్రంథంలో అక్కడక్కడా ఎర్రసిరాతో అండర్‌లైన్ చేసి ఉండటం నన్ను విపరీతంగా కలచివేసింది. అండర్‌లైన్ చెయ్యబడిన గీతల్ని చదివాను. నిజమే. అవన్నీ జీవిత సత్యాలే పలికిన పలుకులే. కాని, మరీ అంతగా నచ్చిన వాక్యాల్ని ఎవరికి వారు మనసులోనే పదిలంగా దాచుకోవాలి. లేకుంటే వేరే చోట ఎత్తి రాసుకోవాలి. ఏ సాధనమైనా అవలంబించవచ్చుగాని, అండర్‌లైన్ చెయ్యటం — మరీ ఎర్రసిరాతో ఆ పని చెయ్యటం — చాలా అభ్యంతరకరంగా తోచింది.

ఆ విషయమే సాంబయ్యగారితో ప్రస్తావించాను. నా పుస్తకంలోనూ ఆ అలవాటును అలా కొనసాగించినందుకు బాధపడ్డారాయన కాని, ఎదురుగానే నవ్వారు ''ఏం చెయ్యనయ్యా నా మతిమరుపు నాదే ఎక్కువ... చదివేసిన పుస్తకంలోని నాకు నచ్చిన మాటలు తరువాత ఎప్పుడో అప్రయత్నంగా గుర్తొచ్చి తెగ ఇబ్బంది పెడ్తాయి. ఏ పుస్తకమో గుర్తున్నా ఆ మాటలు అందులో ఎక్కడున్నాయో ఏ సందర్భంలోవో గుర్తొచ్చి చావవు. అందుకని ఈ పద్ధతి అలవాటయింది. ఏ మూలగా ఎప్పుడైనా ఎర్రసిరా గీతలు కానవచ్చేప్పుడు మాత్రం వేలికి ఎర్రసిరా పెన్ను ఎందుకుంటుంది. ఈ పద్ధతి నా మటుకు నాకు సౌకర్యంగా ఉంది [illegible] — ఇలాంటి పుస్తక ప్రియుడికి — పుస్తకాల్ని మరీ సౌందర్య

## ఎర్ర గీతలు

ఖండాలుగా చూసుకునే వాడికి — ఇది మరీ కొంత మోటుగా కనిపిస్తుందనుకో — అయినా...''

ఆ తరువాత నా దగ్గర్నుంచి తీసుకున్న పుస్తకాలను మాత్రం అలా ఎప్పుడూ 'ఖరాబు' చెయ్యలేదు సాంబయ్యగారు. అందుకు సంతోషమనిపించినా, ఆ పుస్తకాల్లో తమకు నచ్చిన వాక్యాలు తారసిల్లితే, వాటిని గుర్తుంచుకోవటానికి ఆయన ఎంత ఆరాటపడ్డారో, ఎర్రసిరా గీతలు గియ్యకుండా తన చేతిని అదుపులో ఉంచుకోవటానికి ఎంత తంటాలు పడ్డారో అనుకునే వాణ్ణి.

అంత ఆత్మీయంగా ఉన్న మా పరిచయం క్రమంగా సన్నగిల్లిపోతుందని నేను ఊహించలేదు. ఏమో అందుకు కారణాలు ఏమైనా కావచ్చు పైకి మామూలుగానే ఉన్నా, మా మధ్య అనుకోని వైమనస్యం ఏర్పడి ఇద్దరం ఒకరి కొకరం మానసికంగా దూరం కావటం జరిగిపోయింది. అందుకు బాధ్యత నాదా సాంబయ్యగారిదా అని నేను పెద్దగా వితర్కించుకోలేను. అందువల్ల అట్టే ప్రయోజనం ఉండదు గనుక.

ఏ బుద్ధిజీవి ఆలోచనా పరుడూ ఎల్లప్పుడూ ఒక్కలాగే ఉంటూ రావటం జరగదు. ఎదిగే వయసుతోటీ, అభిరుచితోటీ, బాధ్యతతోటీ — క్రమ క్రమంగా సాంబయ్యగారి సాహిత్య కృషిలోని అసమగ్రత నాకు అవగతమౌతూ వచ్చి, దాచకుండా నా అవగాహనకు కొందరు మిత్రులతో చర్చించటం సాంబయ్యగారిలో నా పట్ల విముఖభావం పడటానికి కారణం కావచ్చు.

కొందరు ప్రముఖ సాహిత్యవ్యక్తులతోనూ, సంస్థలతోనూ నాకు పరిచయాధిక్యత ఏర్పడి, కొత్తగా కలం పట్టిన నాకున్నూ అంతో ఇంతో పేరు బడి ఏర్పడటం ఆయనకు ఒకరకమైన ఇబ్బంది కలిగించి ఉండవచ్చు.

దాచుకోకుండా నేను ఆయన రచనల లోని లోటుపాట్లను ఎప్పటికప్పుడు (ఆయనకే) ఎత్తిచూపుతూ రావటమూ ఆయనకు అసంతృప్తి కలిగించి ఉండవచ్చు.

దీలా మొదలైనా, ఆయనలో నా పట్ల ఒక రకమైన శత్రుభావంలాంటిది స్థిరపడి పోయినట్టు నాకు తెలిసిపోయింది.

ఆయన అధ్యక్షుడుగా ఉన్న సాహిత్య సంస్థలలోనూ, ఆయన మాటకు గౌరవం ఉండి జరిగిన కార్యక్రమాలలోనూ నాకు మునుపటి స్థానం లేకపోయింది. చాలా బాధ్యతతో రచన చేశానని చాలామంది నిష్పాక్షిక సాహిత్యకులు మెచ్చిన నా రచనల పట్లా, ఆయన ఏ అభిప్రాయమూ వ్యక్తపరచకుండా ఉండిపోవటమో, మరీ దగ్గరివారితో వాటిని హేళనచేసి మాట్లాడటమో మొదలైంది.

ఈ పరిణామం మొదట మొదట బాగానే కలవరపరచిన మాట వాస్తవమే! వ్యక్తిగా సాంబయ్యగారి పట్ల నాకున్న గౌరవం కూడా ఆయనయొక్క ఈ ప్రవర్తనతో మెల్లమెల్లగా విరిగిపోతూ వచ్చింది. కొంతకాలానికి ఆయన అన్నా ఆయన రచనలన్నా నాలో ఔదాసీనమే మిగిలింది.

రచనా వ్యాసంగం నాకెన్నడూ వృత్తి కాదు. తీరిక వేళల్లో రాసినా బాధ్యతతో

## మాస్కో ఒలింపిక్స్

1980లో జరగనున్న మాస్కో ఒలింపిక్స్ సన్నాహాలు చివరిదశలో ప్రవేశించాయి. 1979 ఏప్రిల్ 6వ తేదీన మాంటెవీడియోలో జరిగిన అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐ ఓ సి) 81వ సమావేశంలో ఒలింపిక్స్-80 నిర్వాహక కమిటీ ప్రతినిధి వర్గం ఈ విషయాన్నే నివేదించింది.

1979 జులై-ఆగస్టులో జరగనున్న 7వ సోవియట్ జాతీయ క్రీడల ఫైనల్సు, ఒలింపిక్ క్రీడా స్థలాల్లోనే జరుగుతాయి. ఈ భారీ క్రీడా పోటీలలో 2,000 మందికి పైగా విదేశీ క్రీడాకారులు పాల్గొంటారు. అంతర్జాతీయ క్రీడల సమాఖ్య లన్నిటికీ ఒలింపిక్ క్రీడా వసతుల నమూనాలు అమోదించి, భావి ఒలింపిక్ నిర్మాణాలలో వాటిని ఉపయోగించవచ్చునని సిఫారసు చేసింది.

మాస్కో ఒలింపిక్ క్రీడలు ప్రారంభం కావడానికి గంటల్లు ఉండే-అంటే 1978 జులై 20 వ తేదీన 22వ ఒలింపిక్స్‌లో వినియోగించబోయే పరికరాల, సామగ్రి జాబితాను సోవియట్ నిర్వాహక కమిటీ సమస్త జాతీయ ఒలింపిక్ కమిటీలకు నివేదించింది.

రాయాలని నా తాపత్రయం. రాసిన కొన్ని చెప్పుకోదగినవిగా ఉండాలని నా ప్రయత్నం. వింతగా అమోదించలేకున్నా, రచనేవృత్తిగా ఉన్న సాంబయ్యగారికే నేనొక శత్రువుగా కనిపించటాన్ని — అర్థం చేసుకున్నాను !

ఏడెనిమిదేళ్ళ క్రితం సాంబయ్యగారు సినీరచయితగా మారిపోయారు. అప్పు డప్పుడూ సినిమాలకు కథలూ మాటలూ రాస్తున్నారు ఈ హడావుడిలో ఆయనకు మునుపటిలా సాహిత్య వ్యక్తులతో గడిపే అవకాశం సన్నగిల్లింది. నన్ను పలకరించటం, కనీసం పైపైనైనా ఆత్మీయంగా ఉండటం— అనీ మానేసి చాలా కాలమైంది. ట్రాన్స్‌ఫర్ల మీద ఊర్లు తిరుగుతూ, ఉద్యోగ నిత్యకృత్యాల్లో ఉన్న నేనూ సాంబయ్యగారి గురించి దాదాపు పూర్తిగా విస్మరించాను పత్రికలలో ఆయన పేరు అడపా దడపా కనిపించినా మునుపటిలా ఆయన రాతల్ని ఆసక్తితో చదవటంలేదు ఆయన గురించి అంతగా ఆలోచించాల్సి వస్తుందని అనుకోలేదు సాంబయ్య స్మారక సంచిక పుణ్యమాని కాకంటే సాంబయ్య నాకు మళ్ళీ ఒకసాటి సమస్య అయినా అయేవాడే కాదు !

* * *

స్మారక సంచిక కోసం రచన చేసే ఆలోచనలో నేనుండగానే ఆఫీసు పని మీద రెండురోజుల ప్రయాణం తగిలింది నాకు పని ముగించి ఒక సాయంవేళ గూడూరు- తిరుపతి రైల్లో వస్తున్నాను. రైల్లో హఠాత్తుగా పలకరించాడు చిదంబరం చిదంబరం ఎవరోకాదు - సాంబయ్యగారి ఏకైక పుత్రుడు !

"బాగున్నారా మేష్టారూ ? విన్నాళ్ళకి కనిపించారు !..."

నేనూ చాలా ఆశ్చర్యపోయాను. చాలా చిన్నవాడిగా చూశాను చిదంబరాన్ని, చాలా ఎదిగిపోయాడు. వ్యవహారజ్ఞుడిలా కనిపిస్తున్నాడు

సాంబయ్యగారి మృతిపట్ల నా సంతాపాన్ని వ్యక్తపరిచాను.

శ్రీకాళహస్తిలో ట్రెయిను ఆగింది. చిదంబరం నా సంచి పుచ్చుకున్నాడు. "పదండి మేష్టారూ... ఇంటికి వెళ్దాం...పొద్దున వెళ్దురుగాని.."

ఏమనటానికీ తోచింది కాదు చిదంబరం ఆప్యాయత కృతకమనుకోలేను. సగం అభ్యంతరంతోనే—రైలు దిగేశాను.


మాట్లాడుతూనే ఉన్నాడు చిదంబరం. మనసు బాగులేదు నాగ.


సాంబయ్యగారిది ప్రశాంత మరణమే! కూతుళ్ళిద్దరికీ పెళ్ళిళ్ళయిపోయాయి. చిదంబరానికి మంచి ఉద్యోగం దొరికింది. మంచి సంపన్న కుటుంబం నుంచి వచ్చింది




# నోటి దుర్వాసనను ఆపండి...
# కోల్గేట్ డెంటల్ క్రీమ్‌తో
# దంతక్షయాన్ని ఎదుర్కోండి

కోల్గేట్ యొక్క నమ్మకమైన సూత్రీకరణ ఎలా పనిచేస్తుందంటే






ఒక్క దంతవైద్యులు మాత్రమే
దీనికన్న మేలైన దంతరక్షణ సమకూర్చగలరు

## విశాఖపట్నం ఓడరేవు

6 లక్షల జనాభా గల విశాఖపట్నంలో నూనె శుద్ధి కర్మాగారం, జింకు కర్మాగారం, రసాయనిక ఎరువుల కర్మాగారం వంటి ఆధునిక పరిశ్రమలు దేశ ఆర్థిక వ్యవస్థలో ప్రముఖ పాత్ర వహిస్తున్నాయి ఓడల నిర్మాణ పరిశ్రమ భారత దేశంలో కెల్లా మొట్టమొదట నెలకొల్పబడింది

1933 లో యీ ఓడరేవు నిర్మాణం జరిగింది ఆనాడది సాలీనా లక్ష టన్నుల రవాణా జరిపేది నేడది కోటి టన్నుల సరకు రవాణా జరుపుతోంది ఈనాడిది భారత దేశపు మూడో పెద్ద ఓడరేవు, తూర్పు తీరానికల్లా పెద్దదీను ఈ మధ్యనే నిర్మించిన వెలుపలి ఓడరేవు యిచటి రేవు కార్మికులకు గర్వకారణంగా వుంది ఈ వారధిలో 25 లక్షల ఘనపు మీటర్ల రాయి, 50 టన్నుల బరువుగల 2 80,000 ఘనపు మీటర్ల కాంక్రీటు పలకలు వాడారు భారతదేశం ముఖ్య ఎగుమతుల్లో ఒకటైన ముడి ఇనుము ఎగుమతి యీ రేవు మొత్తం రవాణాలో సగం వుంటుంది. రోజుకి లక్ష టన్నుల ముడి యినుము ఓడలోకి నింపగలరు

## ఎర్రగీతలు

భార్య. సాంబయ్యగారు తమ కుటుంబానికి సమస్యలేమీ మిగిల్చి పోలేదు

"అమ్మయితే మిమ్మల్నెప్పుడూ తలుచు కుంటూనే ఉంటుంది పేష్కారూ! . ట పిలిమాలొచ్చి నాన్నను బాగా మార్చే శాయి. మదరాసులో మకాం ఎక్కువౌతూ మునుపట్లా ఇంటి దగ్గర సాహిత్య గోష్ఠులు జరగటం తగ్గిపోయింది... నాకేమీ పెద్ద ఇంట్రెస్టు లేదనుకోండి .. మీకు తెలుసుగా. అయినా నాన్నగారి కోసం సాహిత్య వ్యక్తులు వస్తూపోతూ ఉండటం... చర్చలు జరపటం...ఇల్లంతా చాలా కళగా ఉండేది"

చిదంబరం సైన్సు విద్యార్థి పక్కా నిత్యజీవితపు మనిషిని, తండ్రిపట్ల అంతటి ప్రేమాభిమానాలూ గౌరవమూ ఉన్నా, సాహిత్యం పట్ల అభిరుచి కాదుగదా—కనీసం ఆసక్తి గూడా ఏర్పడక పోవటం, చిత్రమే!

సాంబయ్యగారి ఇల్లు—ఏమీ మారలేదు. కాని — ఆ మౌనం లోనూ విలక్షణమైన ఆ గంభీర్యం లోనూ — మృత్యువు పెట్టి పోయిన అడుగు జాడల కొస చాయలు ... ఇంకా తెలుస్తూనే ఉన్నాయి

సాంబయ్యగారి సతీమణి — సరస్వతమ్మ. నన్ను చూసి నిజంగానే సంతోషించింది. సగం అభ్యంతరంతోనే అయినా నేను అక్కడికి రావటం, మరీ శిరసా ఓటమీ కాదనిపించింది!

"ఏంతటి ప్రబుకైనా — అంతే నాయనా...ఆయన పుణ్యాత్ముడు ... మహ రాజులా బతికి, అలాగే వెళ్ళిపోయాడు... కాని..." సహజమైన వేదనతో ఆమె గొంతు రుద్ధమైంది లేదు సాంబయ్యగారి మీద ఆవిడ చెయ్యగలిగే ఫిర్యాదు ఏదీ లేదు ప్రకృతి సిద్ధమైన సహజమైన ఒంటరితనం — ఆ దుఃఖం

అనుక్షణం సాంబయ్యగారినే గుర్తు చేస్తున్న ఆ ఇంట్లో ఆయన కుటుంబీకు లిచ్చిన ఆతిథ్యాన్ని స్వీకరించాను రాత్రి సాంబయ్యగారి గదే నాకు విడిదయింది మూడు బీరువాల నిండుకూ ఉన్న పుస్తకా లను నాకు కాలక్షేప సాధనాలుగా చూపించి నిష్క్రమించాడు చిదంబరం.

వెంటనే పడుకోవాలనిపించి, పడు కున్నాను కాని ఒక పట్టాన నిద్ర పట్టలేదు కిటికీ గుండా వెన్నెలొస్తోంది. గోడనున్న సాంబయ్యగారి ఫోటో నన్ను పలకరిస్తోంది ఆయన ముఖంలో సన్నటి నవ్వు ఉంది మృత్యువు నవ్వుల్ని చెరిపెయ్య లేదా? ఏది శత్రుత్వం? ఏది మిత్రత్వం? నాకెప్పుడు మాత్రం ఏ శత్రుత్వం ఉంది ఆయన మీద? చనిపోయిన వాళ్లని శత్రువులైనా క్షమిస్తారు! సకారణంగానే అయినా, ఆయన నా మీద వైమనస్యం కనబరిచినా— దాన్ని నేను లక్ష్యపెట్టలేదు కదా? మరి — స్మారక సంచికకు ఎందుకని రచన చెయ్య లేక పోతున్నాను? ఏమిటి నన్ను అడ్డు కుంటున్నది?

మళ్ళీ లేచాను. లైటువేసి బీరువాల్లో పుస్తకాలు చూడటం మొదలు పెట్టాను. సాంబయ్యగారి రచనలు పుస్తక రూపంగా వెలువడినవన్నీ గనక దొరికితే నా పని సులువు కావచ్చు ఆయన ఎన్నో పుస్తకాలు ప్రచురించారు నవలలు, కథానికా సంకల నాలు, నాటకాలు, విమర్శనా గ్రంథాలు. వగైరా,పోనీ— అన్నీ కాకున్నా—చాలవరకైనా ఆయన బీరువాల్లో తప్పక దొరుకుతాయని నా ఆశ అతురతగా బీరువాలు వెతికిన నాకు నిరాశే ఎదురయింది వరసలుగా ఉన్న అనేక గ్రంథాల్లో సాంబయ్యగారి రచనలు—నాలుగు పుస్తకాలు మాత్రమే దొరికాయి నాకు అవీ నేను ఎన్నడో చదివినవే!

నాకు తెలిసి సాంబయ్యగారు స్వవిష యానికి సంబంధించి జాగ్రత్త మనిషి! తన రచనలు తాను ఒకచోట చేర్చి చూసు కుని సంతోషించకుండా ఉంటారా?

స్మారక సంచికకు చెయ్యాల్సిన రచన నన్ను ఆరడి చేస్తోంది

లేని ఓపిక తెచ్చుకుని మూడో బీరువా కూడా వెరిచి గాలించాను ఆఖరికి—నా శ్రమ ఫలించింది అన్వేషణ ఫలించిన తృప్తితో నా కళ్ళు మెరిశాయి

బీరువా దిగువన నిలువుగా పేర్చిన పుస్తకాల వెనక, పసుపు కాగితం చుట్టిన బండిల్ ఒకటి కనబడింది అందులోవివి పుస్తకాలని తెలుస్తూనే వుంది తప్పని సరిగా అవి సాంబయ్యగారివే! రచయితకు వుండగల సహజమైన ఆత్మ ప్రాముఖ్య తతో— చాలా జాగ్రత్తగానే దాచుకున్నారు సాంబయ్యగారు!

గోడన ఉన్న సాంబయ్యగారు నవ్వినట్ట యింది

తీరికగా కూచుని తొందరగా బండిల్ విప్పి నిర్ఘాంతపోయాను. మెరుపు కొట్టినట్లయింది. ఆ పుస్తకాల రచయిత—ఎవరో కాదు— నేను! అవి—నేను రాసిన పుస్తకాలే!

నాలో ఒక గొప్ప మౌనం. ఒక జలద రింపు!

అంతటితో ఆగలేదు పుస్తకాలు అక్క డక్కడా తిరగేసి చూసేసరికి నా కళ్ళమ్మట గిర్రున నీళ్ళు తిరిగాయి

ఆ మసకలోంచి మెరుస్తూ కనిపిం చాయి— ఇంకా కనిపిస్తున్నాయి—ఇప్పటికీ—

పేజీల పొడవునా అక్కడక్కడా చెయ్య బడిన ఎర్రపెన్సిల్ అండర్‌లైన్లు. స్పష్టంగా మెరుస్తూ—ఎర్రగీతలు